Rajiv Gandhi University of Knowledge Technologies-Andhra Pradesh

*Catering to the Educational Needs of the Gifted Rural Youth of Andhra Pradesh*

*(Constituted under the A.P Govt. Act 18 of 2008 and recognized as per Section 2(f) of UGC Act, 1956)*

**Fit India Freedom Run**
**19-08-2021**

## ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

వేంపల్లె, ఆగస్టు 19: ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యారాణి పేర్కొన్నారు. జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ట్రిపుల్ఐటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 2.0లో డైరెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవం సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి కొండారెడ్డి, అకడమిక్ డీన్ రమేష్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు రత్నకుమారి, మునిబాబు, డాక్టర్ దీప్తి, డాక్టర్ రోజర్ బిన్నీ, దినేష్ పాల్గొన్నారు.

## శరీర దారుఢ్యాన్ని పెంచుకోవాలి



ఫ్రీడమ్ రన్ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సంధ్యారాణి

వేంపల్లె : విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కె.సంధ్యారాణి పేర్కొన్నారు. గురువారం ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74ఏళ్లు పూర్తి చేసుకుని.. 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించాన్నారు. మొదటగా ఈ కార్యక్రమాన్ని క్యాంపస్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం నుండి ఆర్‌కే వ్యాలీ పైలాన్.. ఆ తర్వాత మళ్లీ వైఎస్సార్ విగ్రహం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ రమేష్, ఎఫ్ఓ వెంకటేష్, ప్రోగ్రాం ఆఫీసర్లు రత్నకుమారి, మునిబాబు, దీప్తి, రోజర్ బిన్ని, దినేష్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ఐటీలో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ ర్యాలీ

**వేంపల్లె :** ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో ఫిట్ ఇండియా-ఫ్రీడమ్ పేరిట గురువారం ర్యాలీ నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డైరెక్టరు కార్యాలయం నుంచి క్యాంపస్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న డైరెక్టరు సంధ్యారాణి మాట్లాడుతూ జాతీయ సేవాసమితి (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం హర్షణీయమన్నారు. ట్రిపుల్ఐటీ ఆర్థిక అధికారి వెంకటేష్, ఎన్ఎస్ఎస్ అధికారులు, రత్నకుమారి, మునిబాబు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డైరెక్టర్ సంధ్యారాణి తదితరులు



## ఆజాద్ కా అమృత్ మహోత్సవం

## జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ

ఇడుపులపాయ : 19 ఆగస్టు ( తరణం విలేకరి)



ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో జాతీయ అమృత్ మహొూత్సవం లో భాగంగా ఫిట్ ఇండియా- ఫ్రీడం రన్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహం నుంచి అకాడమిక్ భవనాలు మీదుగా, అలాగే ఆర్కేవ్యాలీ పైలాన్, నూతన డిపార్ట్మెంట్ భవనాలు తిరిగి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కసిరెడ్డి సంధ్యరాణి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషదగ విషయమన్నారు. అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విధ్యార్థుల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిని కలిగించడమే అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేవ్యాలీ పరిపాలనాధికారి బి. కొండారెడ్డి, అకాడమిక్ డీన్ రమేష్, ఫైనాన్స్ అధికారి వెంకటేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రత్న కుమారి, మునిబాబు, డాక్టర్. దీప్తి, డాక్టర్. రోజర్ బిన్ని, దినేష్, సిబ్బంది విజయ్, ఈశ్వరయ్య, బోధన, బోధనేతర బృందం పాల్గొన్నారు.